శనివారం 18-01-2025

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com


## సింగపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

● విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో భేటీ

2 లో



## పెట్టుబడులకు భారత్ స్వర్గధామం

● జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత్ దృష్టి

● భారత్ మొబిలిటీ ఎక్స్ పో ప్రారంభించిన మోడీ




2 లో

## బిజెపి ఎందుకు ఉచితాలు ఇస్తోంది

● తమపై చేసిన వాదనలు తప్పని అంగీకరించాలి

● బిజెపి మేనిఫెస్టోపై అరవింద్ కేజ్రీవాల్



ముందడుగు ఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. అనేక ఉచిత పథకాలను ఆప్ నుంచి కాపీ చేసిందని ఆరోపించిన ఆయన.. వాటిని ప్రధాని మోదీ ఆమోదించరని అన్నారు. ఉచితాలు ఇస్తున్నందుకు తనను విమర్శించడం తప్పిదమని మోడీ అంగీకరించాలని డిమాండ్ చేశారు."కేజ్రీవాల్ ఉచితాలను ఇస్తున్నారని భాజపా పదే పదే చెబుతోంది. కానీ, ఢిల్లీ ప్రజలకు ఉచితాలను అందజేస్తామని భాజపా జాతీయాధ్యక్షుడు నేడు ప్రకటిం చారు. ప్రధాని తమపై చేసిన వాదనలు తప్పని అంగీక రించాలి" అని భాజపా మేనిఫెస్టోపై ఆప్ అధినేత పేర్కొ న్నారు. భాజపా మేనిఫెస్టోను జేపీ నడ్డా ప్రకటించిన నేపథ్యంలో మాట్లాడిన కేజ్రీవాల్.. ఆ (భాజపా) పార్టీ చేసిన వాగ్దానాలను ఆమోదిస్తున్నట్లు మోదీ చెప్పాలన్నారు.

## జనవరి 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు

◆ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశం

2 లో



## గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం

● ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు

● ఢిల్లీ ఎన్నికలకు బిజెపి మేనిఫెస్టో ప్రకటన



2 లో

## విశాఖ స్టీల్‌కు కేంద్రం భారీ ప్యాకేజీ..

● తెలుగులో ట్వీట్ చేసిన ప్రధాని మోదీ




3 లో

ముందడుగు
శనివారం
18-01-2025
హైదరాబాద్

## సింగపూర్‌లో
# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

ముందడుగు జాతీయం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ భేటీలో పాల్గొన్నారు.

గురువారం రాత్రి రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీ నుంచి బయలుదేరి సింగపూర్ వెళ్లింది. శుక్రవారం ఉదయం వివియన్ బాలకృష్ణన్‌తో వారు భేటీ అయ్యారు. ఆ దేశంలోని అభివృద్ధి పనులతో పాటు తెలంగాణలోని ప్రణాళికలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభమైన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, దానికున్న అవకాశాలపై చర్చ జరిపారు. సింగపూర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రాష్ట్రంలో జరుగుతున్న అంశాలను పోల్చి చూశారు. నిధుల సమీకరణ గురించి సమాలోచనలు చేశారు.

## పెట్టుబడులకు
# భారత్ స్వర్గధామం

ముందడుగు జాతీయం



భారత దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ 'భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025'ను ప్రారంభించారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత దేశం దృష్టిసారిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల (EV)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు.

## గర్భిణీలకు
# రూ.21వేల ఆర్థిక సాయం

ముందడుగు ఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి మేనిఫెస్టోను ప్రకటించింది. 'సంకల్ప పత్రా' పార్ట్-1 పేరుతో భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను రూ.500కే ఇస్తామని పేర్కొన్నారు. 'మహిళా సమృద్ధి యోజన' కింద దిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. వీటితోపాటు ప్రస్తుతం ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం. ఆరు పౌష్టికాహార కిట్లు. ప్రస్తుతం ఇస్తున్న మొదటి సంతానం సమయంలో రూ5వేలు, రెండో సంతానానికి రూ.6వేలకు ఇవి అదనం. మహిళా సమృద్ధి యోజన' కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం. ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు. దీనికి అదనంగా రూ.5లక్షల ఆరోగ్య కవరేజీ. పేద కుటుంబీలకు రూ.500లకే ఎల్పీజీ సిలిండర్ వంటి పలు పథకాలు ప్రకటించారు.

## ఫిబ్రవరి 1న
# బడ్జెట్ ప్రవేశం

ముందడుగు జాతీయం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

ముందడుగు
శనివారం
18-01-2025
హైదరాబాద్

# విశాఖ స్టీల్‌కు కేంద్రం భారీ ప్యాకేజీ..

ముందడుగు జాతీయం

విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. అందుకే ఈ కర్మాగారానికి రూ. 10,000 కోట్లకు పైగా పెట్టుబడిని మద్దతుగా అందించాలని నిన్నటి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. ఆత్మనిర్భర భారత్ సాధించడంలో ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకొని ఈ చర్య చేపట్టామని పేర్కొన్నారు .

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఏటా 7.3 మిలియన్ టన్నుల స్టీల్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నది. ఈ కంపెనీ 2023-24లో రూ.4,848.86 కోట్ల నష్టపోయింది. అంతకు ముందు 2022-23లో రూ.2,858.74 కోట్ల నష్టాల్లో కూరుకుపోయింది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించింది. కేంద్రమంత్రి కుమారస్వామి సైతం ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ప్లాంట్‌కు రూ.18వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. ఆ తర్వాత కొద్దిరోజులకే కేంద్ర ప్రభుత్వం ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడుతల్లో సహాయం అందించింది. తాజాగా రూ.11,440 కోట్లతో ప్యాకేజీని ప్రకటించింది.

ఇకపై అన్నీ మంచి రోజులే : చంద్రబాబు

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని తెలిపారు. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదని.. దీనికి ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇక అన్నీ మంచి రోజులే అని తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ లా ప్రోగ్రామ్‌కు అడ్మిషన్లను ప్రకటించిన శివ్ నాడార్ విశ్వవిద్యాలయం

SHIV NADAR
FOUNDATION

హైదరాబాద్

చెన్నైలోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయం 2024లో శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లాను ప్రారంభించగా, ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్.ఎల్.బి. ప్రోగ్రామ్ రెండవ ఇన్‌కమింగ్ బ్యాచ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. నైతిక, ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన, సామాజికంగా బాధ్యతాయుతమైన న్యాయ నిపుణులను పెంపొందించడంపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం ట్రూ-బ్లూ లిబరల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్‌ను చట్టపరమైన నైపుణ్యాలపై దృష్టి సారించే ప్రత్యేకమైన బోధనతో మిళితం చేస్తుంది. దరఖాస్తులను apply.snuchennai admissions.comలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన పరివర్తన లక్ష్యాలను డీన్, ప్రొఫెసర్ శివ్ స్వామినాథన్ వివరిస్తూ, "శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లాను మా ప్రపంచ స్థాయి అధ్యాపక బృందం ప్రత్యేకంగా ఉంచుతారు. వీరిని ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ప్రిన్స్‌టన్, యేల్ తదితర ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ఎంపిక చేసుకున్నాము అని వివరించారు.

### తమ 3వ ఎడిషన్‌తో తిరిగి వచ్చిన

# అనుభవపూర్వమైన మ్యూజిక్ ఫెస్టివల్



ముందడుగు హైదరాబాద్

సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్ లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్‌ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ జనవరి 14, 2025న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. కార్తీక్ మొహింద్రా, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు పెర్నాడ్ రికార్డ్ ఇండియాలో గ్లోబల్ బిజినెస్ డవలప్ మెంట్ హెడ్ ఇలా అన్నారు, "ప్రజలను ఐక్యం చేయడానికి మరియు స్వచ్ఛమైన మేజిక్ యొక్క క్షణాలను సృష్టించడానికి మ్యూజిక్ యొక్క విశ్వజనీయ భాషకు ప్రత్యేకించి లైవ్ అనుభవాలలో, ఈ విశేషమైన శక్తిని కలిగి ఉంది. రాయల్ స్టాగ్ యువతకు మ్యూజిక్ ను తమ కీలకమైన అభిరుచి మూలస్థంభంగా సంబరం చేయడం కొనసాగిస్తోంది అన్నారు

## ఇది ఒక ఎస్‌యువి, ఇది ఒక ఈవీ, ఇది ఒక బిఎండబ్ల్యూ

హైదరాబాద్

ఆటో ఎక్స్‌పో 2025 లో బిఎండబ్ల్యూ ఇండియా ఫస్ట్-ఎవర్ బిఎండబ్ల్యూ ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేసింది. ఈ కారును నేటి నుంచి భారతదేశం అంతటా బిఎండబ్ల్యూ డీలర్‌షిప్‌లలో బుక్ చేసుకోవచ్చు. మేడ్ ఇన్ ఇండియా'గా బిఎండబ్ల్యూ నుంచి మొదటి ఎలక్ట్రిక్ వాహనంగా బిఎండబ్ల్యూ ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ నిలిచింది. చెన్నైలోని బిఎండబ్ల్యూ గ్రూప్ ప్లాంట్‌లో స్థానికంగా ఉత్పత్తి చేసిన బిఎండబ్ల్యూ ఎక్స్1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ ప్రత్యేకంగా eDrive20L డ్రైవ్‌ట్రెయిన్‌లో అందుబాటులో ఉంది.

విక్రమ్ పవా, ప్రెసిడెంట్ మరియు సీఈఓ , బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "నేడు బిఎండబ్ల్యూ మొట్టమొదటి X1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేయడం ద్వారా భారతీయ ప్రీమియం ఆటోమోటివ్ విభాగంలో ఒక విప్లవానికి నాంది పలికింది. ఇది పెద్దది, ఇది ఒక SUV, ఇది ఒక ఈవీ మరియు ఇది ఒక బిఎండబ్ల్యూ యాప్ అన్ని సమయాల్లో వాహన స్థితిని గమనించడానికి రిమోట్‌గా పనిచేస్తుంది. సౌకర్యం, భద్రతను పెంచే పార్కింగ్ విన్యాసాలలో డ్రైవర్ ప్రభావవంతమైన సహాయాన్ని పొందుతాడు. ముందు, వెనుక యాక్టివ్ పార్క్ డిస్టెన్స్ కంట్రోల్ సెన్సార్ల ద్వారా పార్కింగ్ అసిస్టెంట్ మరియు రియర్ వ్యూ కెమెరా ప్రామాణిక విధుల్లో ఉన్నాయి. సెగ్మెంట్-ఫస్ట్ రివర్సింగ్ అసిస్టెంట్ చివరి 50 మీటర్లు ప్రయాణించిన దూరాన్ని గుర్తుంచుకుంటుంది. అదే మార్గంలో కారును ఆటోమేటిక్‌గా రివర్స్ చేస్తుంది.



ముందడుగు
శనివారం
18-01-2025
హైదరాబాద్

# సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



ముందడుగు వరంగల్

సామాజిక న్యాయ వేదిక (సోషల్ జస్టిస్ ఫోరం) క్యాలెండర్ను ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిచే వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘు వెంకట్రాజ్యం అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర సలహాదారుడు కొమ్మినేని భూపాల్ రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోషల్ జస్టిస్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక న్యాయమే అని దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన చేయడం జరిగిందని అన్ని వర్గాలకు సమాన న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్, జిల్లా సలహాదారుడు సుధాకర్, మరియు రాష్ట్ర నాయకులు న్యాయవాది నరేందర్, కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

# యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ఆవిష్కరణ



ముందడుగు పరకాల

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ కు చెందిన 2025 నూతన క్యాలెండర్ ను హన్మకొండ జిల్లా పరకాల ఏసీపీ. వొడితల సతీష్ బాబు, వరంగల్ రీజనల్ అధ్యక్షుడు సూర. రాజేందర్ ఆధ్వర్యంలో యాక్ సభ్యులచే కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సమాజంలో అవినీతి నిర్మూలన కోసం కృషి చేస్తున్న యాక్ టీమ్ యువతను జాగృతం చేయాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సూర రాజు, పరకాల మండల అధ్యక్షుడు ఆకుల రాజు, నడికూడ మండల అధ్యక్షుడు చేపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### వీరమల్లు పార్ట్-1నుండి

# లిరికల్ సింగిల్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ అప్ డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. షూటింగ్ ముగింపులో ఉన్న నేపథ్యంలో ప్రచారం పనులు ఎప్పుడు మొదలవుతాయా? అని అభిమానులంతా వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లిరికల్ సింగిల్స్ ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా నెటి జనులు అడుగుతూనే ఉన్నారు. తాజాగా ఆ సమయం రానే వచ్చేసింది. నేడు తొలి లిరికల్ సింగిల్ ని రిలీజ్ చేసి అభిమానులకు సర్ ప్రైజ్ చేసారు. మాట వినాలి అంటూ పవన్ కళ్యాణ్ సూపర్ ఎంట్రీ ఇచ్చారు. ఈ పాటను ఆయనే స్వయంగా ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే మాట వినాలి లిరికల్ వీడియోతో వీరమల్లు పాటల ప్రచారం మొదలైంది. వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ ఈ పాట పాడారు. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్ లతో మాట వినాలి గీతం మనోహరంగా ఉంది. ఈ పాటకు పెంచల్ దాస్ అందించిన సాహిత్యం అందించారు.పాటలో ఎంతో లోతైన భావాన ఉంది. మంచి మాటలను వినడం వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను ఈ పాట తెలియజేస్తుంది. పాటలో చక్కని సందేశం ఉంది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను నేర్పిస్తుంది. జీవితంలో సానుకూలత , ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో నైట్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన పాట ఇది. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్ ఆకట్టుకుంటుంది. కీరవాణి సంగీతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో మాట వినాలి, తమిళంలో కెక్కనుం గురువే, మలయాళంలో కేల్క్కనం కన్నడలో మాతు , హిందీలో బాత్ నీరాలిగా విడుదల చేశారు. తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉంది. నిర్మాణానంతర పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

